# మనిషి-దయ్యం

పూర్వం ఒక గ్రామంలో రామయ్య అనే వాడు ఉండేవాడు. అతనికి ఒక ముసలి తల్లి, భార్య, పదేళ్లది చిన్ని కూతురు ఉన్నారు.

రామయ్యకు ఒకసారి తన ఇలవేల్పు అయిన భద్రాద్రిరాముని దర్శించి రావాలనిపించింది. తల్లితోను, భార్యతోను "జాగ్రత్తగా ఉండండి. తొందరగా వస్తానులే." అని చెప్పి రామయ్య భద్రాద్రి పోతున్న భక్తులతో కలిసి యాత్రకు బయలుదేరి వెళ్లాడు.

రామయ్య ఇంటి వెనుక ఒక దయ్యం ఉన్నది. రామయ్య తీర్థ యాత్రలకు వెళ్లటం ఆ దయ్యం చూసింది.

ఆ దయ్యం మనస్సులో ఒక దురాలోచన పుట్టింది. వెంటనే అది రామయ్య ఆకారం దాల్చింది. దయ్యం అచ్చంగా రామయ్యకు మల్లేనే ఉన్నది.

ఆనాటి రాత్రి చీకటి బాగా దట్టంగా ఉన్నది. రామయ్య ఆకారంలో ఉన్నదయ్యం ఇంటికి వెళ్ళి తలుపుతట్టింది. రామయ్య భార్య తలుపుతీసి తనభర్త తిరిగిరావటం చూసి ఆశ్చర్యపోయింది. "మీరు భద్రాద్రి వెళ్లలేదేం?" అని ప్రశ్నించింది.

**చావలి జయలక్ష్మి**

"భద్రాద్రి వెళ్లే దారిలో దొంగలబాధ విపరీతంగా ఉన్నదిట. అందరమూ కలిసిఉంటే భయము లేదు కాని తక్కినవారు సరాసరి భద్రాద్రివెళ్లటం మానేశారు. ఇంకా తక్కిన పుణ్యక్షేత్రాలు కూడా సందర్శించి, ఆ తరువాత భద్రాద్రి వెళ్తారుట. ఎంతకాలం పడుతుందో ఏమోనని నేను తిరిగి వచ్చేశాను. మనకు రాసిపెట్టిఉంటే మరెప్పుడయినా ఆ రామయ్య తండ్రి దర్శనం చేసుకుంటాను" అన్నది దయ్యం.

రామయ్య తల్లి, భార్య ఆ మాటలు నమ్మారు. ఆ దయ్యం ఇంట బయటా రామయ్యగా చలామణి అవుతున్నది. ఎవరికీ ఏ అనుమానం కలగలేదు.

సంవత్సరంగిర్రున తిరిగివచ్చింది. భద్రాద్రి వెళ్లినరామయ్య అక్కడి నుండి ఇంకా కొన్ని తీర్థాలుకూడా సేవించి ఇంటికిచేరుకున్నాడు. "తల్లి భార్య, కూతురు ఎట్లా ఉన్నారో" అనుకుంటూ రామయ్య ఇంటి గుమ్మంలో కాలుపెట్టాడు.

ఇంతలో రామయ్య వేషంలో ఉన్న ఆ దయ్యం అక్కడికి వచ్చి, "ఎవరు నువ్వు? నీకేం కావాలి?" అని

---

## ★ స్కార్లెట్ పింపర్నల్ ★

నేను చూసుకుంటానులే. నీ సలహా అక్కర్లేదు. కాని నామీద ఏమీ ఆశపెట్టుకోవద్దు నువ్వు—నీ ఫ్రాన్సు దేశము." అంటూ వెనుకకు తిరిగిచూడకుండా మార్గరెట్ తోటలు తలుపు దగ్గరదాకాపోయింది.

పావలిన్ అక్కడే నిలబడి "తొందరపడినిశ్చయం చెయ్యకు. మళ్లానేను లండన్‌లో కనిపిస్తాను"అన్నాడు.

"లండన్‌లో కాకపోతే మరోగిండన్‌లో కనబడు. కాని ఈవిషయంమాత్రం ఇంతే. ఇంకొకమాటలేదు." అని బదులుచెప్పి మార్గరెట్ లోపలకువెళ్లిపోయింది.

తాను అనుకున్నపని ఇలా ఎదురుతిరిగినా పావలిన్ కొంచెంకూడా నిరుత్సాహపడలేదు. మార్గరెట్ తనను నిరసించి, 'ఛీ' అన్నంతపని చేసినా చిన్నబుచ్చుకోలేదు. తాపీగానిలబడి, చేతులు నలుపుకొని, నస్యం ఒక్కపట్టు నాసికాపుటాలలోకి ఎక్కించి సంతృప్తిగా ఇకిలించుకుంటూ వెళ్లిపోయినాడు.

(ఇంకాఉంది)

అడిగింది. ఇది విన్న రామయ్యకి బలే కోపంవచ్చింది "నాకేం కావాలా? భేష్! భేష్!!" అని అరిచాడు. "ఇది నా యిల్లు—నేను యాత్రలకివెళ్లి తిరిగివచ్చాను. నేనీ యింటికి యజమానిని—తెలుసా? నువ్వు ఎవరు? ఇక్కడ ఎందుకున్నావ్? నీ కిక్కడేంపని?" అన్నాడు రామయ్య కోపంతో. దయ్యం వికటంగా నవ్వి, "హాహా! బలేవాడివే! ఇది నా యిల్లు. ఈవిడ నా తల్లి. ఇది నా భార్య. ఇది నాకూతురు. నువ్వెవరవో మోసకారివి. ఫో,ఫో! తక్షణం బయటికి నడు!" అన్నది నిర్లక్ష్యంగా. రామయ్య గత్యంతరంలేక బయటికి వచ్చేశాడు.

రామయ్య గ్రామాధికారివద్దకు వెళ్ళి, జరిగినవృత్తాంతమంతా ఆయనకు విన్నవించి, తనకు న్యాయం కలుగజేయవలసిందిగా కోరాడు. గ్రామాధికారి ఆ దయ్యాన్నికూడా పిలిపించాడు.

ఈ యిద్దరు మనుష్యుల్లో ఎవరు నిజమైన రామయ్యో? ఇద్దరూ ఒకే విధంగా కనబడుతున్నారు; ఒకే విధంగా మాట్లాడుతున్నారు, ఒకే విధంగా ప్రవర్తిస్తున్నారు. వాళ్లని పరిశీలించి పరిశీలించి ఆ గ్రామాధికారి విసుగెత్తిపోయినాడు. "అయ్యా, నేను నిజమైన రామయ్యనండి. ఆ యిల్లు నాదేనండి ఈ మనిషి మోసకారి అండీ!" అని యిద్దరూ చెపుతున్నారు. ఇక ఎట్లా తీర్పుచెప్పటం? వీళ్లిద్దరిలో నిజమైనరామయ్య ఎవరు? ఎంత ఆలోచించినా, ఆ గ్రామాధికారికి ఏమీ తోచింది కాదు. ఏరోజు కారోజు "రేపు తీర్పు చెపుతాను" అని వాయిదా వేస్తున్నాడు.

ప్రతిరోజూ నిజమైన రామయ్య ఆ గ్రామాధికారి వద్దకు వస్తున్నాడు. నిరాశతో, నిస్పృహతో తిరిగి వెళ్లిపోతున్నాడు. ఒకనాడు ఒక ముసలిగొల్లవాడు "రామయ్యా! నీకు తీర్పుచెప్పారా?" అని అడిగాడు. "లేదయ్యా, ఇంకా యేం చెప్పలేదు." అని జవాబిచ్చాడు రామయ్య విచారంతో.

"మరే, మా గొల్లవాళ్ళ పిల్లవాడు ఒకడున్నాడు. వాడిపేరు గోపన్న. వాడు ఈ చిక్కుసమస్య విడదీయగలడు. గ్రామాధికారితో



తుట్టు నూలు, అల్లికనూలుతో తయారగు మీవస్త్రములు మెత్తగాను, గట్టిగాను వుండవలెనంటే టవర్ మార్క్ ఉత్తమశ్రేణి నూలు చాల ఉతయుక్తమైనదని నిర్ణయింపబడినది ఇది కటటుగాను, పిడులుగాను లభించును

జె. కె. కాటన్‌మాన్యుఫాక్చరర్స్, లి.
కమలాటవర్ కాన్పూర్.

# ★ మనిషి - దయ్యం ★

చెప్పు. ఆయన ఒప్పుకుంటే, రేపు వాడు అక్కడికివస్తాడు" అన్నాడా ముసలిగొల్లవాడు." అట్లాగైతే. గ్రామాధికారితో చెపుతాను" అన్నాడు రామయ్య.

మరునాడు గ్రామాధికారి గోపన్నని పిలిపించాడు. "అయ్యా, నేను తీర్పు చెప్పగలను. కాని నాకు మీరు కొంత సహాయపడాలి. బోలుగా ఉన్న ఒక చిన్న వెదురుకర్ర, మూడు వీశల మైనమూ నాకు మీరు దయచేసి యిప్పించండి.' అన్నాడు గోపన్న వినయంగా చేతులు కట్టుకుని నిలబడి. గ్రామాధికారి గోపన్నకు కావలసిన మైనమూ, వెదురు కర్రా, యిప్పించాడు.



బహూనుడు!

—ఫొటో : డి. వెంకటేశ్వరరావు, ఏలూరు.

గోపన్న రామయ్యనీ, దయ్యాన్నీ పరీక్షగా తేరిపార చూశాడు. "మీ యిద్దరిలో నిజమైన రామయ్య ఎవరో నిర్ణయించటం చాలా కష్టం. కాని మీలో ఎవరో ఒకరు మోసకారి అయి ఉండాలి. సరే, నేనొక చిన్న పరీక్ష పెడతాను. దానితో ఎవడు నిజమైన వాడో తేలిపోతుంది." అన్నాడు.

రామయ్యవైపు తిరిగి "నువ్వు ఈ వెదురు బొంగులో దూరగలవా?" అని అడిగాడు గోపన్న. "నీకేమైనా పిచ్చి ఎక్కిందా ఏమిటి? నే నా చిన్నబొంగులో ఎట్లా దూరగలను?" అని కోపంగా అరిచాడు రామయ్య.

గోపన్న దయ్యంవేపు తిరిగి, "సరే, ఎవడు నిజమైన రామయ్య అయితే, వాడే ఈ వెదురుబొంగులో దూరగలడు. కాబట్టి నీవు దాంట్లో, దూరగలవేమో చెప్పు!" అన్నాడు. "నేను దూరగలను" అన్నదిదయ్యం. "సరే, కాని" అన్నాడు గోపన్న, మానవాకారంలో ఉన్న దయ్యం నిమిషంలో సన్నగా పొగగా మారిపోయి, మెల్లగా వెదురుబొంగులో దూరింది. వెంటనే గోపన్న వెదురు బొంగు రెండు చివరల్లోనూ బాగా మైనం దట్టించి, రెండు వేపులా గట్టిగా మూసివేశాడు. "ఎవరైనా ఈ వెదురుకర్రను తీసికెళ్ళి సముద్రంలో పారవేయండి. ఇక ఈ విధవదయ్యం పీడ వదిలిపోతుంది" అన్నాడు గోపన్న విజయోత్సాహంతో. అక్కడున్న వారంతా ఆశ్చర్యపోయినారు. దయ్యానికితగిన శాస్తి జరిగినందుకు సంతోషించారు రామయ్య సంతోషంగా ఇంటికి వెళ్ళాడు. ★